## 56. పూగజ్ తునాయి నాయనారు

పూగజ్ తునాయి నాయనారు శేరువిల్లిపుత్తూరుకు చెందిన ఆది శైవస్థుడయిన ఋషి. పరమ శివభక్తితత్పరుడు. దేవాలయ అర్చకుడు. శైవాగమాల ప్రకారము మంత్ర యుక్తముగా అభిషేకము, నిత్యార్చన నిష్టగా పట్టుదలతో చేయుట ఆయన నిత్యకృత్యము. ఒకసారి దేశంలోకరువువచ్చింది. ఆహారము కొనుటకు గూడ డబ్బు లేకపోయింది. ఆయనకున్న నిరంతర ధ్యాన తత్పరత, శివసేవాతత్పరత ఆకలితో నకనకలాడుతున్నా - దేవాలయం విడిచి పోవుటకు ఆయన మనస్సంగీ కరించలేదు. పూజచేస్తూనే వున్నాడు. బక్కచిక్కి ఆయన అస్తిపంజరము బయటపడ్డది. అయినా ఆ ప్రదేశాన్ని నాయనారు విడువలేదు. ఓపిక లేకపోయినా ఒక రోజున అభిషేకానికి దేమునికి జలము తెచ్చి శివ లింగానికి అభిషేకము చేస్తూంటే చేతిలోని కడవ జారి శివలింగంపై బడ్డది. నాయనారు మిక్కిలి అలసట మూలాన్ని స్పృహ కోల్పోయాడు. పరమ శివుడు ఆయన కలలో కన్పించి కరువు సమసిపోయేటంత వరకు గుళ్లో రోజు ఒక నాణెము విడిచి పెడతానని - దాని తో ఆహారము తెచ్చుకొని తినమని ఆదేశించాడు. నాయనారు లేచి చూస్తే తన కల నిజ మే ననిపించింది. ఎదురుగా ఒక నాణెం కన్పడింది. ఈ విధంగా భగవంతుడు కరువు తీరేటంతవరకు సహాయము చేశాడు. నాయనారు విడువకుండ తన శివపూజను కొన సాగించి అంత్యమున శివసాయుజ్యమందినాడు.

# 56. పూగజ్ తునాయి నాయనారు

పూగజ్ తునాయి నాయనారు శేరువిల్లిపుత్తూరుకు చెందిన ఆది శైవస్థుడయిన ఋషి. పరమ శివభక్తితత్వరుడు. దేవాలయ అర్చకుడు. శైవాగమాల ప్రకారము మంత్ర యుక్తముగా అభిషేకము, నిత్యార్చన నిష్టగా పట్టుదలతో చేయుట ఆయన నిత్యకృత్యము. ఒకసారి దేశంలోకరువువచ్చింది. ఆహారము కొనుటకు గూడ డబ్బు లేకపోయింది. ఆయనకున్న నిరంతర ధ్యాన తత్వరత, శివసేవాతత్వరత ఆకలితో నకనకలాడుతున్నా - దేవాలయం విడిచి పోవుటకు ఆయన మనస్సంగీ కరించలేదు. పూజచేస్తూనే వున్నాడు. బక్కచిక్కి ఆయన అస్తిపంజరము బయటపడ్డది. అయినా ఆ ప్రదేశాన్ని నాయనారు విడువలేదు. ఓపిక లేకపోయినా ఒక రోజున అభిషేకానికి దేమునికి జలము తెచ్చి శివ లింగానికి అభిషేకము చేస్తూంటే చేతిలోని కడవ జారి శివలింగంపై బడ్డది. నాయనారు మిక్కిలి అలసట మూలాన్ని స్పృహ కోల్పోయాడు. పరమ శివుడు ఆయన కలలో కన్పించి కరువు సమసిపోయేటంత వరకు గుళ్లో రోజు ఒక నాణెము విడిచి పెడతానని - దాని తో ఆహారము తెచ్చుకొని తినమని ఆదేశించాడు. నాయనారు లేచి చూస్తే తన కల నిజ మే ననిపించింది. ఎదురుగా ఒక నాణెం కన్పడింది. ఈ విధంగా భగవంతుడు కరువు తీరేటంతవరకు సహాయము చేశాడు. నాయనారు విడువకుండ తన శివపూజను కొన సాగించి అంత్యమున శివసాయుజ్యమందినాడు.